www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 1 ఏప్రిల్ 2023



నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి-రాజోలు

ప్రభుత్వ పాఠశాల టెన్త్ విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని పింకిబి హార్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, చింతలమోరి సర్పంచ్ డాక్టర్ రాపాక రమేష్ బాబు సూచించారు.శుక్రవారం పింకిబి హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మలికిపురం మండలం చింతలమోరి జెడిపి హైస్కూల్లో టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి పలు విషయాలు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు , పింక్ హార్ట్స్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ రాపాక మహేష్, సభ్యులు నక్కాసంజయ్ , ఓగిరి మనోహర్,ర్యాలి శ్రీను పలువురు పాల్గొన్నారు.



పరీక్షా సామగ్రి అందజేస్తున్న దృశ్యం

ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-అమలాపురం

ప్రస్తుత రబీ సీజన్లో ధాన్యం కొనుగోలులో గతంలో ఉత్పన్నమైన సమస్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా స్థాయి అధికారులతోను, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా,మండల స్థాయి అధికారులతో ధాన్యం కొనుగోలు నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో, 1,71, 721 ఎకరాలలో రబీ సాగు చేయబడిందని తద్వారా 6,30, 857 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూమ్ నెంబర్లు 8309432487, 94416 92272 లలో రైతులు సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాల న్నారు. రైతు భరోసా కేంద్రాలను గ్రామ వ్యవసాయ సహాయకులు ఇ క్రాప్ తేమ శాతం నిబంధనల ప్రకారం వరి సేకరణ విధానం చేపట్టాలని వరి రకాల సంబంధించి రైతులకు అవగాహన పెంపొందించాలన్నారు. నమూనా పరీక్షల అనంతరం వివిఎలు మొబైల్ యాప్ లో కూపన్లను రూపొందించి రైతులకు జారీ చేయాలన్నారు. గోనెసంచులు హమాలీలు, రవాణా వసతులతో మ్యాపింగ్ చేయాలన్నారు. తక్కువ శ్రేణి గింజలు కేలీలు తదితర నాణ్యత పరీక్షలు నిర్వహించాలని తేమ శాతం 17 గా ఉండాలని ధాన్యం యొక్క విశ్లేషణ పద్ధతులు నిబంధన ప్రకారం చేపట్టాలని సూచించారు. సాధారణ రకం ధాన్యం 75 కేజీలు రూ. 1,530, గ్రేడ్ఎరకం 75 కేజీలు రూ.1,545లు నిర్ణయించారన్నారు.కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కె.తులసి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు, జిల్లా వ్యవసాయ అధికారి కె.నాగేశ్వ రరావు, సహాయ కార్మిక కమిషనర్ నాగలక్ష్మి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సహాయ సంచాలకులు కె.విశాలాక్షి, జిల్లా సహకార అధికారి రాధాకృష్ణారావు, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్ రావు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర


రబీధాన్యం కొనుగోలుపై సమావేశం

రామచంద్రపురం రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ముందస్తు సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో మండలంలో ఉన్న కొనుగోలు సిబ్బంది తో ధాన్యం కొనుగోలు సంబంధించి చేపట్టవలసిన విధివిధానాలు వ్యవసాయ అధికారులు వివరించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆదేవిధంగాతొలకరి ధాన్యం కొనుగోలు సమయంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకుండా చూసుకోవాలని రైతులకు కొనుగోలు కేంద్ర సిబ్బంది నిరంతరం అందుబాటులోఉంటూఎప్పటికప్పుడు వచ్చిన ధాన్యాన్ని మిల్లులకు చేరవేస్తూ ప్రభుత్వం ఇచ్చిన 21 రోజుల్లోపు డబ్బులు జమ అయ్యే విధంగా అధికారులు అందరూ కృషి చేయాలని తెలియజేశారు. ధాన్యం తేమ శాతం విషయంలో ను క్వాలిటీ విషయంలో అధికారులు అత్యంత శ్రద్ధతో పనిచేయాలని క్షేత్రస్థాయిలో ఇచ్చిన రిపోర్టు, మిల్లర్ దగ్గర వచ్చే రిపోర్టు ఒకటే అయ్యేవిధంగా ఉండాలని ఖచ్చితంగా ప్రమాణాలు అన్ని పాటించాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రవి, తహశీల్దార్ వైద్యనాథ్ శర్మ, అన్ని గ్రామాల గ్రామ వ్యవసాయ/ఉద్యాన సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన టెక్నికల్ అసిస్టెంట్స్ మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

'ఆసరా'తో మహిళల ఆర్థిక సాధికారత

ప్రజాశక్తి - రామచంద్రపురం

మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలని ఉద్దేశంతో సిఎం జగన్ వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని ఏర్పాటు చేశారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని ద్రాక్షారామలో ఆసరా మూడో విడత పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. రామచంద్రపురం నియోజ కవర్గానికి ఆసరా మూడో విడతలో రూ.12కోట్ల53 లక్షల 71 వేలు అందజేసినట్లు మంత్రి వివరించారు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, మండల అధ్యక్షులు అంబటి భవాని, మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి, వైసిపి నాయకులు పెట్ల శ్రీనివాసరావు, వాసంశెట్టి శ్యామ్, బీకేమురెడ్డి సత్యనారాయణ, వెంకటాయపాలెం సర్పంచ్ యల్ల మెల్లి సతీష్ కుమారి, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, జెడ్ పి టి సి మెర్నిడి వెంకటే శ్వరరావు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. **మామిడికుదురు** పాశర్లపూడి వినాయక నగర్ లేఔట్ లో ఎంపిపి సూరిపల్లి వనజకుమారి అధ్యక్షతన వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత కార్యక్రమం నిర్వహించారు. పి.గన్నవరం, రాజోలు ఎంఎల్ఎలు కొండేటి చిట్టిబాబు, రాపాక వరప్రసాద్ రావులు పాల్గొని పి.గన్నవరం పరిధిలో 11 గ్రామాల్లో 883 గ్రూపులకు రూ.7,19,95,954, రాజోలు నియోజక వర్గ పరిధిలోని 7 గ్రామాలలో 411 గ్రూపులకు 2,92, 45, 662 డ్వాక్రా సంఘాల అకౌంటులకు జమ చేశారు. కార్యక్రమంలో కటకం శెట్టి ఆదిత్య, యు వి వి సత్యనారాయణ, తులా గోపాలకృష్ణ, కొమ్ముల రాము, ఎంపీడీవో కారుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** పట్టణ పరిధిలోని వైఎస్ఆర్ మూడో విడత ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమం స్థానిక బస్టాండ్, ఏడిద రోడ్డులోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూకదుర్గా రాణి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్సి బిక్కిన కృష్ణార్జున చౌదరి, వైసిపి రాష్ట్ర నాయకులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, కర్రి పాపారాయుడు, రెడ్డి రాజబాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ పట్టణ పరిధిలోని 919 గ్రూప్ సభ్యులకు 7,47,44006 చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, కౌన్సిల్ సభ్యులు చిట్టూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ద్రాక్షారామలో ఆసరా చెక్కు అందజేస్తున్న మంత్రి వేణు

నీటి సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నీటి సంరక్షణ అందరి బాధ్యతనిజన విజ్ఞాన వేదిక పర్యావరణ వేత్త కె.మృత్యుంజయ రావు అన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రపంచ జల దినోత్సవ ం పది రోజుల ఫెస్ట్ ముగింపు సమావేశం ముమ్మిడివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం వి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మత్యుంజయ రావు మాట్లాడుతూ భూతలం మీద వున్న మొత్తం నీటిలో 2 శాతం మంచుగడ్డ రూపంలో దవప్రాంతంలో వుందన్నారు. మిగిలిన ఒక శాతం ప్రపంచ జనాభా 800 కోట్లు ఉపయోగించుకోవాలన్నారు. భారతదేశం జనాభా ప్రకారం మనకు 0.04 శాతం మాత్రమే మనకు లభిస్తుందన్నారు. నీరు లేకపోతే జీవం లేదన్నారు. రాష్ట్ర పర్యావరణ విభాగ కన్వీనర్ కే.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నీటిని పొదుపుచేయడం అలవర్చుకోవాలన్నారు. జల సంరక్షణ చేద్దాం భావితరాలకు అందిద్దామని అని విద్యార్థుల చేత నినాదాలు చేయించారు. కార్యక్రమంలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు, జెజెవి జిల్లా అధ్యక్షులు జనుపల్లి సత్యనారాయణ, చెకుముకి జిల్లా కన్వీనర్ ఎన్.అబ్బులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక నాయకులు, విద్యార్థులు

అల్లర్ల కేసులు ఎత్తివేయడం రాజ్యాంగ విరుద్ధం

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా పేరు మార్పులపై గత ఏడాది అమలాపురం పట్టణంలో జరిగిన అల్లర్ల కేసులు ఎత్తివేయడం రాజ్యాంగ విరుద్ధమని దళిత ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమలాపురం అల్లర్ల కేసులను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేస్తామని చేసిన ప్రకటనను నిరసిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దళితులపై దాడులను వ్యతిరేకిస్తూ శుక్రవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏదిరపల్లి అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. బొంతు రమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ నేరస్తులను నిర్దోషులుగా అమాయకులుగా ప్రభుత్వం ప్రకటన చేయడం సిగ్గుచేటని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలాపురం అల్లర్ల కేసుల ఎత్తివేత ప్రకటనను విరమించుకోవాలని, నిందితులందరినీ అరెస్టు చేసి శిక్షించాలని, అల్లర్ల సూత్రదారులను పాత్రధారులను గుర్తించాలని, ఈ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేయాలని డిమాండ్చేశారు. నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా దళిత ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. సమావేశంలో దళిత ప్రజాసంఘాల నాయకులు గిడ్ల వెంకటేశ్వర రావు, రేవు తిరుపతిరావు, ముత్తాబత్తుల రమణ నక్కా సంపత్ కుమార్, నూతనపాటి వివేక్, శెట్టి బత్తుల తులసిరావు, ముత్తా బత్తుల శ్రీనివాసరావు, గెద్దాడి బుద్ధరాజ్, పాము సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో దళిత ప్రజాసంఘాల నాయకులు

సమన్వయంతోనే అభివృద్ధి

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి, జెడ్పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల సర్వసభ్య సమావేశానికి తరచూ ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ గైరహాజరవుతున్నారు,సమస్యలు ఎవరికి చెప్పుకుని పరిష్కరించుకోవాలి అంటూ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సమావేశానికి ఆయా శాఖలకు చెందిన 21 మంది అధికారులు హాజరవ్వాల్సి ఉండగా 12 మంది మాత్రమే హాజరవ్వడం, అదికూడా కొందరు కిందిస్థాయి ఉద్యోగులను సమావేశానికి పంపించడం వల్ల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని, సమావేశానికి అధికారులందరూ విధిగా హాజరయ్యేటట్టు చూడాలని గోపవరం ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడుకొండలు తదితరులు ఎంపిడి ఒ కెఎస్.గౌరీ కుమారిని కోరారు. .ఎక్కడా విద్యుత్ కోతలు అధికారకంగా లేకపోయినప్పటికీ తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుండడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విలసవిల్లి సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి అన్నారు. పలు సమస్యలను వివిధ గ్రామాల సర్పంచ్లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, సర్పంచ్ లు కడిమి చిన్నవరాజు, కుంచే బుల్లియ్య, పెయ్యల రాజకుమార్,యర్రంశెట్టి రామచంద్ర రావు,చిక్కం పెదబాబు,కుంచే గౌరీ, ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారుల పాల్గొన్నారు.



చిత్రపటాన్ని మంత్రికి అందిస్తున్న దృశ్యం

కమనీయం వెంకన్న కల్యాణం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కల్యాణాన్ని బండిగుప్తాపు పాండురంగ వెంకట సుధారాణి దంపతుల చేతుల మీదుగా అర్చకులు జరిపించారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ దంపతులు, ఎంఎల్సి బొమ్మి ఇజ్రాయేల్ ముఖ్య అతిధులు గా హాజరయ్యారు. ఆలయ చైర్ పర్సన్ దూడల విరీతదేవి, ఇఒ సాయిబాబు యాత్రికులకు ఏర్పాట్లు చేసారు . పట్టణ సిఐ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మంత్రి విశ్వరూప్కు స్వామివారి చిత్రపటం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ రెడ్డి నాగేంద్ర మణి, జక్కంపూడి కిరణ్, కుడుపూడి భాగ్యలక్ష్మి, చెల్లుబోయిన శ్రీనివాసరావు, పరసా పరమేశ్వరావు, పందిరి శ్రీహరిరాంగోపాల్, తిక్కిరెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల అంగన్వాడీకేంద్రాల వద్ద పోషకారహారంపై అవగాహన, ర్యాలీలు తదితర కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. **కపిలేశ్వరపురం** మండలంలోని అంగన్వాడీ కేంద్రాల వద్ద పోషక విలువలతో కూడిన ఆహారంపై అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ సిడిపిఒ గజలక్ష్మి, అన్నారు. శుక్రవారం సత్యనారాయణ పురం లో పౌష్టికాహార విలువలపై నిర్వహించిన కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటలక్ష్మితో కలిసి ఆమె పాల్గొన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ 'పోషణ పక్వాడ" పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా గజలక్ష్మి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతో శ్రేయస్కరమన్నారు. నిరంతరం పోషణ ఆహార విలువలుపై అవగాహన కార్యక్రమం కొనసాగించాలని, మెరుగైన పోషకాహారం, మంచి ఆరోగ్యం, పరిశుభ్రత, చిరుధాన్యాల ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ చర్యలు, స్వచ్ఛత, ఇమ్యూనైజేషన పోషణ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు బాలింతలు, తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** పోషక ఆహార ప్రక్రియను ఆన్లైన్లో నమోదు చేయాలని అంగన్వాడీ కార్యకర్తల కు ఎంపిడిఒ కె.జాన్లింకన్, సర్పంచ్ తమన శ్రీనివాస్ సూచిం చారు. చెముడులంక అంగన్వాడీ కేంద్రంలో జరుగుతున్న సెక్టార్ సమావేశానికి వారు శుక్రవారం విచ్చేసి, ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించారు. ప్రభుత్వం పోషన్ పక్వాడాను అంగన్వాడీ కేంద్రాలకు అప్పగించిందని, పారదర్శకంగా అమలు చేయాల న్నారు. చెముడులంక, నర్సిపూడి, ఆలమూరు సెక్టార్లో గల 76 అంగన్వాడీ కేంద్రాల్లో ఆరేళ్ల చిన్నారుల వరకు నూరు శాతం ఆధార్ నమోదు చేయించాలన్నారు. చిన్నారులకు, గర్భిణు లకు, బాలింతలకు అందించే ఆహారంలో ఉత్తమ పోషకాలు ఉండాల న్నారు. కార్యక్రమంలో కార్యదర్శి యు.రేణుక, ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.వరలక్ష్మి, నాయకులు దొండపాటి చంటి, మోటూరి సురేష్, అంగన్వాడీలు పాల్గొన్నారు.**ఆలమూరు** గర్భిణుల రక్తహీనతను నియంత్రించేందుకు ప్రభుత్వం సరఫరా చేసిన పౌష్టికాహారం ఎంతో దోహదపడుతుందని ఎంపిటిసి సభ్యులు పంపన లక్ష్మి అన్నారు. శుక్రవారం తాపేశ్వరం గ్రామంలో అంబేద్కర్ ఏరియాలోని అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమం సూపర్వైజర్ సత్యవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కపిలేశ్వరపురం ప్రాజెక్టు సిడిపిఒ గజలక్ష్మి మాట్లాడుతూ పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం అని చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఎస్. నాగాంజలి, పంచాయతీ కార్యదర్శి పి. శ్రీనివాస్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



చెముడులంకలో ర్యాలీ



కపిలేశ్వర పురం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఒ గజలక్ష్మి



తాపేశ్వరంలో సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

పింగళి వెంకయ్యకు నివాళి

ప్రజాశక్తి-మండపేట

జాతీయ జెండాను రూపొందించి 102 సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా స్థానిక సంగమేశ్వర కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో పింగళి వెంకయ్య విగ్రహానికి హెచ్ఎం ప్రధానోపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్, విద్యార్థులు జాతీయ జెండాలతో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యం

ప్రజాశక్తి - మండపేట

పట్టణంలోని కలువపువ్వు సెంటర్లోని మున్సిపల్ కార్యాలయం చెంతనే నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమ కట్టడంపై అధికారుల ఉదాసీనతపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని లోకాయుక్త ఫిర్యాదు చేసి దీనిపై కోర్టు ద్వారా పోరాటం చేస్తానని కామన అన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

ఎండియుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఐపి.శెట్టి, డిటి జానకి రామయ్య లకు శుక్రవారం వారు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మేము ప్రభుత్వానికి వ్యతిరేకులం కాదని మా న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని విన్నవించామన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో పర్యాయాలు హామీ ఇచ్చి తప్పిందని వారు వాపోయారు. రాష్ట్ర సంఘ ఆదేశాల మేరకు నడుస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎండియుల మండల అధ్యక్షుడు వై.త్రిమూర్తులు, ఉపాధ్యక్షుడు ఎం.సత్య నారాయణ, కార్యదర్శి కె.రామారావు, ఎం.మెహర్ రెడ్డి, గారపాటి త్రిమూర్తులు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-కొత్తపేట

రైతు సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని పలువురు అన్నారు. శుక్రవారం పలివెల సొసైటీలో జనరల్ బాడీ సమావేశం సొసైటీ చైర్మన్ పి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మండలం అధ్యక్షులు మార్గాన గంగాధర్ ప్రతి ఏడాది మార్చి31 జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించే ప్రక్రియలో భాగంగా మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు శ్యామల, డైరెక్టర్లు కడలి వెంకటేశ్వర రావు, తదిరులు పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు చర్యలు

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండలంలో ఎక్కడైనా ఎవరైనా మట్టి అక్రమ తవ్వకాలు జరుపుతున్నట్లు తమ దష్టికి తీసుకు వస్తే సంబంధిత వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని కాట్రేనికోన తహశీల్దార్గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ హెచ్చరించారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మండలంలో ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు అందించవలసిన ఇళ్ల స్థలాల విషయమై చర్యలు తీసుకుంటామన్నారు. ఎపి సచివాలయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న తాను శిక్షణ నిమిత్తం గతంలో రావులపాలెం తహశీల్దార్గా వచ్చానని, తర్వాత డిప్యూటేషన్ పై కాట్రేనికోన వచ్చినట్లు ఆయన వివరించారు.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాశక్తి - అంబాజీపేట

కళా వెంకట్రావు ఆటో యూనియన్ ఏర్పాటుచేసిన చలివేంద్రం శుక్రవారం బండారు మల్లిబాబు ప్రారంభి ంచారు. ప్రయాణికులకు దాహర్తి తీర్చేం దుకు ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన చలివేంద్రం చాలా ఉపయోగపడుతుందని ఆయన అభినందించారు. గ్రామంలో వారిని పూర్తిగా తీసుకుని ప్రధాన ఆర్ అండ్ బి రహదారిలో చలివేంద్రాలు ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో అటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మల్లి బాబు

ప్రతి ఇంటికీ వైద్య సేవలు

ప్రజాశక్తి-కాట్రేనికోన

గ్రామాల్లో ప్రతి ఇంటికీ వైద్య సేవలు చేరువ చేయాలనే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని కాట్రేనికోన పిహెచ్సి వైద్యాధికారి పి.నీలిమ తెలిపారు. మండల పరిధిలోని పెనుమల్ల, లక్ష్మీ వాడ పంచాయతీలకు ఫ్యామిలీ డాక్టర్ విధానంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిని సందర్శించి వైద్య సమస్యలు తెలుసుకొని, నమోదు చేసుకొని, వైద్య సేవలు కార్యక్రమంలో సిబ్బంది పి.వంశీ, దేవి,దుర్గా, మంగాదేవి తదితరులు వైద్య సేవలు అందించారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-మండపేట

వచ్చేనెల మూడో తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఇఒ నాయుడు రామచంద్రరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండపేట పట్టణంలో ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సెంటెన్స్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, మండలంలోని ఏడిద, ద్వారపూడి, కేశవరంల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్. పట్టణంలో 4, రూరల్ లో 5 కాగా మొత్తం 9 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. **కొత్తపేట** రాష్ట్రం లో టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ కు సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పరీక్ష కేంద్రాలకు వెళ్లే స్టూడెంట్స్ కు హాల్ టికెట్ చూపించే స్టూడెంట్స్ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని ఆ శాఖ మంత్రి ఆదేశాలు జారీ చేశారని ఉచిత ప్రయాణ సదుపాయాన్నివిద్యార్థులు ఉపయోగించుకోవాలని ఎంఇఒ ఎం.హరిప్రసాద్ తెలిపారు ఏప్రిల్ 3 నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సందీప్

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సత్యవాడ సందీప్ కుమార్ విజయం సాధించినట్లు తెలిపారు శుక్రవారం రాత్రి జరిగిన అసోసియేసన్ ఎన్నికలు నిర్వహించగా అధ్యక్ష పదవికి సత్యవాడ సందీప్ కుమార్, ఎలిశెట్టి వెంకటేశ్వర ప్రసాద్ లు పోటీ చేశారు. ఈ సంర్భంగా జరిగిన ఎన్నికల్లో 115 ఓట్లు పోల్ అవ్వగా సందీప్ కుమార్కి 77ఓట్లు, సమీప ప్రత్యర్థికి 38 ఓట్లు వచ్చాయి. విజేతగా నిలిచిన సందీప్ కుమార్ అధ్యక్షునిగా, వైస్ ప్రెసిడెంట్గా రెడ్డి, కార్యదర్శిగా ఉంగరాల నారాయణ మూర్తి ఎన్నికయ్యారు. విజేతలకు పలువురు అభినందనలు తెలియజేశారు

వేలం ద్వారా రూ.47వేల ఆదాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

వెల్ల గ్రామ పంచాయతీ కి శుక్రవారం నిర్వహించిన ఆశీల వేలం రూ.47 వేల ఆదాయం లభించినట్లు గ్రామ కార్యదర్శి రాయుడు ఈశ్వర రావు తెలియజేశారు. గ్రామంలో నిర్వహించిన ఆశీల వేలం ద్వారా 2023-24 కి అనిశెట్టి వీరబాబు రూ.47వేలక పాడుకున్నరని ఆయన వివరించారు.

కానిస్టేబుల్కు సాహసరత్న అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఐ.పోలవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జెడ్పి ఉన్నత పాఠశాల వద్ద ప్రజ్ఞా సాహితీ వ్యవస్థాపకులు డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు శుక్రవారం సాహస రత్నం అవార్డును ఎఆర్ కానిస్టేబుల్ అంగాని చిన వీరబాబు అందు కున్నారు. వివరాలు ఇవి.. జిల్లా ఎస్పి కార్యాలయంలో ఎఆర్ కానిస్టేబుల్గా అంగాని చినవీరబాబు పని చేస్తున్నారు. గత నెల 17న యానాం- ఎదుర్లంక వారధి పై నుంచి యువతి గోదావరి నదిలోని దూకి ఆత్మహత్యాయత్నం చేసింది .అటుగా వెళ్లుతున్న చిన వీరబాబు నదిలో దూకి ఆమె ను రక్షించారు. చిన వీరబాబు సాహసాన్ని జిల్లా ఎస్పి సిహెచ్ సుధీర్ కుమార్ రెడ్డి అభినందించి నగదును రివార్డుగా అందించారు. అవార్డు ప్రదాన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఛైర్మ న్ ఉంగరాల వెంకటేశ్వరరావు, ఎంఇఒ కె.వెంకటేశ్వరరావు, హైస్కూల్ హెచ్ఎం వి.సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



వీరబాబును సత్కరిస్తున్న దృశ్యం

శ్రీనివాస్ కృషి అభినందనీయం

ప్రజాశక్తి-కాట్రేనికోన

యన్ యం యం యస్ పోటీ పరీక్షలో కాట్రేనికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పదిమంది విద్యార్థులను అర్హత సాధించేటట్టు కృషి చేసిన సైన్సు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ సేవలు అభినందనీయమని పలువురు నాయకులు కొనియాడారు. శుక్రవారం కాట్రేనికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాకమిటి ఛైర్మెన్ గిడ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లితండ్రులు ఒక ప్రత్యేక అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభలో సైన్స్ ఉపాధ్యాయుడు లంకె హేమ శ్రీనివాస్ కు విద్యార్థుల తల్లితండ్రులు, హెచ్ఎం తదితరులు సత్కరించారు. అనంతరం ఆయనకు బంగారం ఉంగరం బహూకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, నల్లా నరసింహ మూర్తి తదితరులు అభినందించారు.

నేరాలు ఘోరాలు



మృతదేహంతో ఆందోళన చేస్తున్న బాలుడి బంధువులు

టెన్త్ విద్యార్థి అనుమానస్పద మృతి

ప్రజాశక్తి - పెదపూడి



సాయిదుర్గ (ఫైల్)

పెదపూడి మండలం జి.మామిడాడ గ్రామంలో పదో తరగతి విద్యార్థి ఈతకు వెళ్లి కోనేరులో అనుమానస్పదంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లి దండ్రులు మృతదేహంతో పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో కాకినాడ రూరల్ సీఐ శ్రీనివాసు, పెదపూడి ఎస్ఐ వాసు, డిఇఒ అన్నపూర్ణ, పాఠశాల హెచ్ఎం.కె.శ్రీనివాసు, తదితరులు ఆందోళనకారులతో మాట్లాడారు. దీనిపై పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి ఆందోళన విరమింప చేశారు. సీఐ శ్రీనివాసు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జి.మామిడాడ గ్రామానికి చెందిన పేరూరి వెంకన్న, దుర్గ దంపతులకు రెండో సంతానం సాయిదుర్గ(16) స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. శుక్రవారం ప్రతి రోజు మాదిరిగా సాయిదుర్గ పాఠశాలకు వెళ్లాడు. పాఠశాల్లో పదో తరగతి విద్యార్థులు గ్రూప్ ఫోటో తీయించుకున్న అనంతరం సాయిదుర్గతోపాటు జి. సూర్యతేజ, కె.అనిల్ కుమార్, కె.వంశీ, అఖిల్ ఆదిత్య ఐదుగురు సాయిదుర్గ ఇంటి వద్ద స్కూల్ బ్యాగ్ పెట్టి కోనేరులో స్నానానికి వెళ్లారు. అక్కడ అఖిల్ ఆదిత్య, సాయిదుర్గ కోనేరులో స్నానానికి దిగారు. ఇద్దరు చెరువులో ఉండగా మిగిలిన ముగ్గురు మతులు ఇంటికి వచ్చి బ్యాగ్‌లు తీసుకుని వెళ్లిపోయారు. కొంతసేపటికి కోనేరులో సాయిదుర్గ మునిగిపోయాడంటూ స్థానికులు, అఖిల్ ఆదిత్య, సాయిదుర్గలను గట్టుపైకి తీసుకొచ్చారు. వెంటనే విద్యార్థి అపస్మారక ఉపాధ్యాయులకు తెలియజేసి స్థానికుల సహాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే సాయిదుర్గ చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధుమిత్రులు తన కొడుకును తోటి విద్యార్థులు చంపేశారంటూ పాఠశాల వద్ద మెయిన్ రోడ్డుపై ఆందోళన చేపట్టారు. అలాగే ఉపాధ్యాయులు పాఠశాల నుంచి ఎందుకు బయటకు పంపించారంటూ మీరే బాధ్యులంటూ ఆరోపించారు. కొంత సేపటికి ట్రాఫిక్ జామ్ అయింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. తల్లి దండ్రులు, తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులులతో మాట్లాడారు. తోటి విద్యార్థులతో జరిగిన సంఘటనపై వివరాలు నమోదు చేశారు. ఈ సంఘటనపై తండ్రి వెంకన్న ఫిర్యాదుపై అనుమానస్పద కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టి చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో ఆందోళన విరమించారు. మృతుడి తండ్రి, తల్లి, అన్నయ్య పణి దుగ్గ చేపల వ్యాపారం చేస్తుంటారు.

కరెంట్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి - కరప

కరప శివారు పేపకాయల పేట గ్రామంలో కరెంట్ షాక్‌తో యువకుడు మతి చెందినట్లు గ్రామస్తులు పోలీసులు తెలిపారు. పేపకాయల పేట గ్రామానికి చెందిన పేపకాయల వెంకటరమణ ఇటీవల గ్రామంలో ఓ శాంతి బిల్డింగ్ సెంటర్ వద్ద నూతనంగా ఒక డాబా ఇల్లు నిర్మిస్తున్నారు. ముంబై టాటా కన్స్ట్రక్షన్ సర్వీసెస్ లో జాబ్ చేస్తున్న మూడో కుమారుడు పేపకాయల మణికంఠ (23) ఇంటి వద్ద నుండే విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం ఉదయం సుమారు 6.30 గంటలకు సదరు ఇంటి గోడలు తడపడానికి మోటర్ పంపు ఆన్ చేయగా అది పనిచేయలేదు, స్విచ్ ఆన్ చేసిన సంగతి మర్చిపోయిన మణికంఠ ఆ మోటర్ పంపును రిపేర్ చేస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం 108 లో కాకినాడ జిజిహెచ్ కు తరలించారు. మణికంఠను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కరప పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రామకృష్ణ తెలిపారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం జి.మేడపాడు-బిక్కవోలు రైల్వే స్టేషన్ల మధ్యలో విజయవాడ వైపు వెళ్ళే ఎగువ ట్రాక్‌పై శుక్రవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతదేహం గుర్తు తెలియనంతగా ఛిద్రం అయింది. సామర్లకోట కీ మేన్ బన్వర్‌లాల్ మీనా సమాచారం మేరకు రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ పి.నంత ఫిర్యాదు మేరకు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి సామర్లకోట రైల్వే ఎస్ఐ బి.లోవరాజు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కోటిపల్లి గ్రామంలో శుక్రవారం ఒక మహిళ మెడలో బంగారు గొలుసు దొంగలు చోరీచేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. కోటిపల్లిలో సాధనాల వరలక్ష్మి కోటిపల్లిలో గల ఒక కిళ్లీ కొట్టు వద్ద నిలబడింది. ఈ సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలోని రెండు కాసుల బంగారు గొలుసు లాక్కొని పరారయ్యారని తెలిపారు. ఈ మేరకు ఆమె కె.గంగవరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి ఎస్ఐ చిరంజీవి దర్యాప్తు చేస్తున్నారు.

అమరావతినే రాజధానిగా ప్రకటించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని సిం జగన్ ప్రకటించాలని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత విశాఖ నుంచి పాలన సాగిస్తామని సిఎం జగన్ పట్టుబట్టడం ఎంఎల్సీ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. అమరావతి కోసం ప్రాణాలు త్యాగం చేసిన రైతులు, మహిళలు చేస్తున్న ఉద్యమం 1200 రోజులకు చేరిన నేపథ్యంలో రైతుల ఉద్యమానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



వృద్ధులకు పేస్టులు అందజేస్తున్న దంత వైద్యులు

వృద్ధులకు దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- కాకినాడరూరల్

అంతర్జాతీయ డిసెన్సిటైజింగ్ దినోత్సవం సందర్భంగా స్థానిక రమణయ్యపేట దంత వైద్య శాలలో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో వృద్ధులకు డిసెన్సిటైజింగ్ పేస్టును ఉచితంగా అందజేసి, దంత వైద్య పరీక్షలు చేశారు. ఐడిఎ అధ్యక్షుడు డాక్టర్ వెదురుపాక సతీష్ మాట్లాడుతూ 'దంతాలు సున్నితంగా తయారై సలుపు పెడితే ప్రత్యేకంగా రూపొందించిన డీసెన్సిటైజింగ్ టూత్ పేస్ట్ వాడటం వలన ఉపశమనం లభిస్తుందన్నారు. డాక్టర్ అడ్డాల సత్య నారాయణ మాటాడుతూ గట్టిగా బ్రషింగ్ చేయడం వల్ల దంతాలలో సున్ని తత్వం పెరిగి, ఎనామెల్‌ను దెబ్బ తింటుందన్నారు. డాక్టర్ సువర్ణ బ్రషింగ్ విధానాన్ని చార్ట్‌ల సహాయంతో వివరించారు. కార్యక్రమంలో డాక్టర్లు సాయి కార్తిక్, చైతన్య, వృద్ధులు పాల్గొన్నారు.

వినికిడి సమస్యలపై అశ్రద్ధ తగదు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ప్రస్తుత జీవన విధానంలో మితిమీరిన సామాజిక మాధ్యమాలు ఉపయోగించడం, పెద్ద శబ్దాలు వినడం వల్ల చిన్న, పెద్ద తేడా లేకుండా వినికిడి సమస్యలు వస్తుంటే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని డాక్టర్ గుబ్బల లక్ష్మణ ప్రసాద్ సూచించారు. సర్పవరం బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శక్తివంతమైన స్మార్ట్ ఫోన్లలో ఎక్కువసేపు మాట్లాడటం వలన అధిక రేడియేషన్ విడుదలై వినికిడి లోపం వస్తుందన్నారు. చెవిలో నూనె వేయడం ఇతర వస్తువులతో చెవిలో తిప్పుకోవడం తగదని అన్నారు. పెద్ద శబ్దాలను వినే మైక్ సెట్లను ఉపయోగించరాదని డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిటిసి నాగమణి మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం



కామిశెట్టి నాగమణి (ఫైల్)

పెద్దాపురం మండలం గుడివాడ గ్రామానికి చెందిన గుడివాడ, సిరివాడ ఎంపిటిసి కామిశెట్టి నాగమణి (50) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతికి హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, జడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకె సత్యవతి, ఎండిఒ కరక హిమ మహేశ్వరి, వైస్ ఎంపిపిలు కంటే ప్రభావతి, మిరియాల లోవరాజు, గుడివాడ, సిరివాడ సర్పంచ్‌లు కనపర్తి నూకరాజు, వినుకొండ కృష్ణకుమారి సంతాపం వ్యక్తం చేశారు.

యానాం వార్తలు

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు విడుదల -ఎంఎల్ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బందికి 7నెల జీతాలకు సంబంధించి రూ.15లక్షల ఒక వెయ్యి 689 ను మంజూరుచేస్తూ ఆరోగ్యశాఖ కార్యదర్శి ఎ పునీతమేరీ ఉత్తర్వులు జారీచేసారని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుక్రవారం తెలిపారు.

అవుట్ సోర్సింగ్ సిబ్బంది నియమించుకున్న సంబంధిత ది యానాం మల్టీ పర్పస్ సర్వీస్ ప్రైవేట్ సంస్థ కు మొత్తాన్ని మంజూరు చేసిందన్నారు. ఇటీవల జిజిహెచ్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతాల గూర్చి అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లాన్నారు. ఆదివిధంగా సిబ్బందికి సంబంధించి బకాయిలతోపాటు ఇఎస్ఐ, ఇపిఎఫ్, జిఎస్ తదితర బిల్లుల ప్రతినెలా చెల్లించాల్సివుంటుందని సంబంధిత ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన కాపీని జిజిహెచ్ డిప్యూటీ డైరెక్టర్ కు పంపినట్లు తెలిపారు.

వరద నుంచి రక్షణకు రూ.139 కోట్లతో పనులు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు

యానాం నియోజకవర్గాన్ని గోదావరి వరదలనుంచి రక్షణ కల్పించేవిధంగా చేపట్టే వరద నియంత్రణ గట్టు నిర్మాణానికి రూ.139 కోట్లతో కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు పిడబ్ల్యుడి మంత్రి లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం పుదుచ్చేరి అసెంబ్లీలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ వరదరక్షణ ఏటిగట్టు నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని కోరారు. దీనికి మంత్రి లక్ష్మీనారాయణ సమాధానమిచ్చారు. గత ఏడాది జులై నెలలో భారీ వరదలు వచ్చిన నేపథ్యంలో పలు ప్రాంతాలు తీవ్రంగా ముంపుకు గురయ్యాయన్నారు. దీంతో లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ స్పందించి ఆదేశాల 19న యానాంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించినారని, అప్పుడే రక్షణగట్టుకు నిధులు మంజూరు కోరుతూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని అవి మంజూరయిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు

విద్యార్థులతో మానవహారం

యానాం స్థానిక రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శుక్రవారం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని హెచ్ఎం నళిని కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు వందమంది విద్యార్థినీ విద్యార్థులతో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఇబిఎస్ బి) అనే అక్షరాలతో మానవహారంగా మలిచారు. దానిలో భాగంగా పుదుచ్చేరి, కరైకల్, మాహే, యానాంకు చెందిన చిత్రాలతో కూడిన వాల్ మేగజైన్, ఫాన్సీ డ్రెస్, గ్రూప్ డాన్సులు, తమిళ్ వాక్యాలు, సామెతలు, చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

4న మద్యం దుకాణాలు బంద్

యానాం కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి వ్యాప్తంగా కారైకల్, మాహే,యానాంలలో ఈ నెల 4న మహావీర్ జయంతి సందర్భంగా యానాంలోని మద్యం దుకాణాలు, బార్లు మూసి వేయాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

చిన్ననాటి నుంచే సేవా కార్యక్రమాలు

చిన్న వయసులోనే సేవా కార్యక్రమాలు చేయడం విద్యార్థులు అలవర్చుకోవాలని ఆర్ఎఒ మునిస్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జయపీరన్ ఆధ్వర్యంలో ఇంచార్జి ప్రిన్సిపల్ ఎ.చంద్రశేఖరన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ 2023 ను ఆర్ ఎ ఒ మునిస్వామి ప్రారంభించి, కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వి వి ఎల్ పి రాజు,సాధనాల బాబు,నాగ అజ్మీర,వాలంటీర్లు పాల్గొన్నారు.

జిజిహెచ్‌కు రూ.76 లక్షల వైద్య పరికరాల అందజేత

ప్రజాశక్తి - కాకినాడ



యంత్రాన్ని ప్రారంభిస్తున్న దర్శకుడు రాఘవేంద్రరావు

కాకినాడ సీ పోర్టు సిఎస్ఆర్ నిధులు రూ. 76 లక్షలతో జిజిహెచ్‌కు మెడికల్ అనస్తీసియా ఉపకరణాలు, వెంటిలేటర్లను సమకూర్చింది. ఎంపీ వంగా గీత, కలెక్టర్ కృతికాశుక్లా, ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, సినీ దర్శకులు కె.రాఘవేంద్రరావుతో కలిసి వీటిని ఆసుపత్రికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి గీత మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరితో పాటు పొరుగు జిల్లాల ప్రజలకు జిజిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఖాళీలను భర్తీ చేసినట్లు వెల్లడించారు. మేజర్ సర్జరీలు చేసేందుకు వీలుకల్పించే పరికరాలు అందజేసిన సీపోర్ట్స్ లిమిటెడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపోర్ట్స్ సిఎండి కెపి.రావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ డి.హేమలతాదేవి, ఆర్ఎంసి ప్రిన్సిపల్ నరసింహం పాల్గొన్నారు.

పిల్లల ప్రాణాలను కాపాడేందుకు సాయం

కోరమాండల్ ఎడి శంకర సుబ్రహ్మణియన్

ప్రజాశక్తి - కాకినాడ



యంత్రాలను ప్రారంభిస్తున్న శంకర సుబ్రహ్మణియన్

పసి పిల్లల ప్రాణాలు కాపాడటం ఎంతో ఆనందానిచ్చిందని కోరమాండల్ ఎడి శంకర సుబ్రహ్మణియన్ అన్నారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ రూ.22 లక్షల సిఎస్ఆర్ నిధులతో జిజిహెచ్‌లో చిన్నపిల్లల వార్డులో బేబీ వార్మర్లు, ఫోటో థెరఫీ యూనిట్లు, ఎయిర్ కంప్రెషర్లు, వాక్యూమ్ పంపులు తదితరాలను సమకూర్చింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతకు కోరమాండల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంకర సుబ్రహ్మణియన్ వీటిని శుక్రవారం అందజేశారు. జిజిహెచ్ పీడియాట్రిక్ హెచ్ఒడి డాక్టర్ ఎంఎస్.రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణియన్ మాట్లాడారు. పదేళ్లుగా చిన్నారుల ప్రాణాలను కాపాడటంలోనూ, వారి ఆరోగ్యాన్ని సంరక్షించడంలో, పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందించడంలో తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. జిజిహెచ్ యంత్రాంగం సమన్వయంతో గత పదేళ్లుగా ఎంతో మంది పసిపిల్లల ప్రాణాలు కాపాడగలిగామన్నారు. తమకు అవకాశం కల్పించినందుకు కోరమాండల్ జిల్లా పాలనా యంత్రాంగానికి, జీజీహెచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ హేమలత మాట్లాడుతూ కోరమాండల్ ఇంటర్నేషనల్ సహాయంతో శిశు మరణాల రేటును గణనీయంగా తగ్గించగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డిఎస్‌విఎల్.నరసింహం, సిపిఒ పి.త్రినాథ్, కోరమాండల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమీర్ అల్వీ, కోరమాండల్ యూనిట్ హెడ్ సిహెచ్.శ్రీనివాసరావు, జిఎంహెచ్‌ఆర్ పద్మనాభం, జిజిహెచ్ వైద్యులు, సిబ్బంది, కోరమాండల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీచ్ రోడ్డులో లైట్ల ఏర్పాటుకు విరాళం

ప్రజాశక్తి - కాకినాడ

కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, కాకినాడ సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా కాకినాడ బీచ్ రోడ్ విద్యుదీకరణ, వీధి లైట్ల ఏర్పాటు కోసం రూ.30 లక్షల సాయం అందించింది. దీనికి సంబంధించిన డిడిని కోరమాండల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (న్యూట్రియంట్ బిజినెస్) శంకర సుబ్రహ్మణియన్ కలెక్టరేట్‌లో కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియకు శుక్రవారం అందజేశారు. కోరమాండల్ యాజమాన్యం వాకలపూడి, వలసపాకల గ్రామపంచాయతీలలో పారిశుధ్యం మెరుగుపరచడానికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. పంచాయతీలలో ప్రజా అవసరాల నిమిత్తం కమ్యూనిటీ భవనాల నిర్మాణం, ఆర్ఓ ప్లాంటు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోనికి తీసుకొస్తామని ఈ సందర్భంగా జెసికి వివరించారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ యూనిట్ హెడ్ సి.హెచ్.శ్రీనివాసరావు, జీఎం (హెచ్ఆర్) పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాజు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం



బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా జియువిబి.రాజు, జనరల్ సెక్రటరీగా కవి హనుమంతరావు ఎన్నికయ్యారు. మొత్తం 15 మంది ప్యానల్ సభ్యులతో కూడిన నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్నికైంది. వైస్ ప్రెసిడెంట్‌గా గేడెల వెంకటేశ్వరరావు, ట్రెజరర్ ఎంవి.దుర్గాప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీగా సిహెచ్‌వి.రామారావుచౌదరి ఎన్నికయ్యారు. స్పోర్ట్స్ సెక్రటరీగా కెవి.ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లైబ్రరీ సెక్రటరీగా మేకా శ్రీనివాస్ రావు, లేడి రిప్రజంటేటివ్ కె.వెంకటలక్ష్మి ఎన్నికయ్యారు. 30 సంవత్సరాలు పైబడిన కమిటి మెంబరు విభాగంలో ఎ.వెంకటరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 20 సంవత్సరాలు పై బడిన విభాగంలో సుమన్‌పాల్, 10 సంవత్సరాలు పైబడిన విభాగంలో లేడీ కమిటీ మెంబర్ ఎమ్‌డి హాజీనా బేగం ఎన్నికయ్యారు. 5 నుంచి 10 సంవత్సరాలు పైబడిన విభాగంలో కమిటీ సభ్యులుగా ఎస్.తాతారావు, జి.దేవిభవాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2 నుంచి 5 సంవత్సరాలు పైబడిన విభాగంలో ఎం.నాగేంద్ర ఎన్నికయ్యారు. ఎలక్షన్ ఆఫీరుగా పి.రామరాజు, పర్యవేక్షకులుగా సిపిఆర్.రెడ్డి, పి.రమేష్, ఎం.సత్యపద్మిని, కె.మల్లేశ్వరరావు, కెఎల్.భవాని, ఎ.రూపారాజేశ్వరి, డి.ప్రసన్న, కెవి.ప్రసాద్, కె.హనుమంతరావు, మణికంఠ వ్యవహరించారు. నూతన కమిటీకి బార్ అసోసియేషన్ సభ్యులు, అడ్వకేట్లు, అడ్వకేటు గుమస్తాలు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రాణించాలి

ప్రజాశక్తి - అమలాపురం

ప్రభుత్వ పథకాల లబ్ధిని, బ్యాంకు లింకేజీ రుణాలను ఆదాయ వనరులు ఒనగూరే రంగాలలో పెట్టుబడిగా పెట్టి మంచి పారిశ్రామికవేత్తలుగా రాణించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఎస్ఎస్ జి మహిళలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు మహిళా పారిశ్రామికవేత్తలు అద్భుతమైన వస్తు, వస్త్ర ప్రదర్శన అమ్మకాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కోనసీమ జిల్లాలో దిగ్గజ కార్పొరేట్ సంస్థలు బ్యాంకర్లు సౌజన్యంతో జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిజినెస్ ఉమెన్ ఎక్స్పో పలువురిని విశేషంగా ఆకట్టుకుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర దశ్యకళల అకాడమీ చైర్మన్ కుడిపూడి సత్య శైలజ, పురపాలక సంఘ అధ్యక్షులు రెడ్డి సత్య నాగేంద్ర మణి, ఎంపిపి కె.భాగ్యలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుమలత, సిపిఒ వెంకటేశ్వర్లు, చీఫ్ కోచ్ సురేష్ కుమార్, డిఐపిఆర్ఒ కె. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'బయోడైవర్సిటీ'పై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల్లో ఎపి బయోడైవర్సిటీ బోర్డు ఐ క్యాప్ ప్రోగ్రామ్ లో భాగంగా సంగీత శ్రీ విద్యా వైద్య ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ చైర్మన్ వి.ప్రసాదం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, గ్రామ వైసిపి అధ్యక్షులు రావాడ సత్తి బాబు సమక్షంలో శుక్రవారం ఈ సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అంతరించి పోతున్న వక్షజాతిని కాపాడటం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలను గురించి వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని వ్యక్తిగతంగా తగ్గించుకోవాలన్నారు. అనంతరం సంస్థ చైర్మన్ ప్రసాదం సహకారంతో 121 మంది విద్యార్థులకు పదవ తరగతి ఎగ్జామ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కశ్రీ సంజీవరెడ్డి, హెచ్ఎం వెంకటలక్ష్మి, వి.విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మృదంగ విద్వాంసులు నాగేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన ప్రముఖ మృదంగ విద్వాంసుడు వక్కలగడ్డ నాగేశ్వరరావు (88) శుక్రవారం మృతిచెందారు. ఆయన కపిలేశ్వరపురం సర్వారాయ హరికథా పాఠశాలలో 50 సంవత్సరాలుగా మృదంగ ఉపాధ్యాయునిగా సేవలు అందించారు. పలు రాష్ట్రాల్లో హరికథా ప్రదర్శనల్లో మృదంగ సహకారమందించి మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి వంటి ఎంతో మంది ప్రముఖుల నుంచి పురస్కారాలు అందుకున్నారు. అలాగే ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీ కృష్ణ కచేరీల్లోను మృదంగ సహకారమందించారు. మృదంగ నాగేశ్వరరావు మరణానంతరం కాకినాడ బాదం బాలకష్ణ ఐ బ్యాంకుకు తన నేత్రాలను దానం చేశారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

'నేటికీ దళితులపై కొనసాగుతున్న వివక్ష'

ప్రజాశక్తి-రాజోలు

సమాజంలో నేటికి దళితుల పై వివక్ష కొనసాగుతూనే ఉందని ఎస్‌సి కమీషన్ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్ అన్నారు. రాజోలు రోటరీ భవనంలోతహశీల్దార్ బి.ముక్తేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సివిల్ రైట్స్ డే సమావేశంలో పాల్గొన్న ఆనంద్ ప్రకాష్ మాట్లాడారు. సమావేశంలో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాల పై గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల హయాంలో దళితుల సమస్యలపై పోరాటం చేస్తున్న నాయకులపై పోలీసులు బనాయించిన అక్రమ కేసులు ఎత్తేయలని, రాజోలు నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహాలకు జరిగిన అవమానకర సంఘటనల్లో దోషుల అరెస్ట్ నిమిత్తం ప్రత్యేక దర్యాప్తు అధికారిని నియమించాలని రాజోలు నియోజకవర్గ దళిత సంఘాల తరుపున ఎస్‌సి కమిషన్ సభ్యులకు దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ మెమోరాండం ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్. బాలాజీరావు, ఎస్ఐ కృష్ణమాచారి, ఎంపిపి కేతా శ్రీనివాస్, వైస్ ఎంపిపి పోలుమూరి శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో 'ఫియస్టా' జోనల్ కాంపిటేషన్స్

ప్రజాశక్తి-మండపేట



విజేతలతో ఎంఇఒ తదితరులు

తాపేశ్వరం శ్రీచైతన్య స్కూల్లో ప్రైమరీ విద్యార్థులకు ఫియస్టా జోనల్ లెవెల్ కాంపిటేషన్స్ స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపిడిఒ ఐదం రాజు, ఎంఇఒ నాయుడు రామచంద్రరావులు ముఖ్యఅతిథిగా విచ్చేసిమాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించేందుకు జోనల్ కాంపిటేషన్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రామచంద్రపురం, రావులపాలెం, అనపర్తి, తాపేశ్వరం బ్రాంచి విద్యార్థులు జోనల్ లెవెల్ లో పాల్గొనే నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో రీజనల్ ఇన్‌ఛార్జి నరేష్, వైస్ ప్రిన్సిపల్ రాము, ప్రైమరీ ఇన్‌ఛార్జి ఉమ, ప్రైమరీ, కో-ఆర్డినేటర్ శిరీష, డిన్ అరుణ్, సి-ఇన్‌ఛార్జి లీలాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు విరాళం

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరు అరుంధతి పేటలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు దాత వంటిపల్లి పాపారావు రూ.1,25,000 విరాళాన్ని శుక్రవారం కమిటీ సభ్యులకు అందజేశారు. గత ఏడాది అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహం ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ఆయన నగదును ఆలమూరు దళిత ఐక్య వేదిక సభ్యులకు అందజేశారు.